Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

శనివారం 02-05-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 320 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

# డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సీవీ ఆనంద్

- సంస్కరణల సారథికి పోలీసుల గౌరవ వందనం




**న్యూస్ డెస్క్, 01 మే (ఇది కద నిజం):** తెలంగాణ స్టేట్‌గా పోలీస్ బాస్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఉదయం డీజీపీ కార్యాలయానికి చేరుకున్న ఆయనకు పోలీసు ఉన్నతాధికారులు సాదరంగా ఆహ్వానం పలికారు. కార్యాలయ ఆవరణలో పోలీసుల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం నిర్ణీత సమయానికి తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు.

అనుభవజ్ఞుడైన అధికారిగా ముద్ర

1991 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి అయిన సీవీ ఆనంద్‌కు క్షేత్రస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు విశేషమైన అనుభవం ఉంది. కెరీర్ తొలినాళ్లలో ఉమ్మడి వరంగల్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో ఏఎస్పీ, ఎస్పీ గా విధులు నిర్వహించారు.

# కార్మికుల శ్రమ సీఎంకు అర్థం కావట్లేదు




- ప్రభుత్వంపై మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్

**న్యూస్ డెస్క్, 01 మే (ఇది కద నిజం):** తెలంగాణ రాష్ట్రంలో కార్మికుల శ్రమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అర్థం కావడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. మే డే సందర్భంగా తెలంగాణ భవన్‌లో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని మండిపడ్డారు. కరోనా కష్టకాలంలో వలస కార్మికులను కేసీఆర్ ప్రభుత్వం ఆదుకుందని, వారిని కడుపులో పెట్టుకుని చూసుకున్నామని గుర్తు చేశారు. మున్సిపల్, విద్యాశాఖలను సీఎం తన వద్దే పెట్టుకున్నారని.. దీంతో ఆ వ్యవస్థలు కుప్పకూలే స్థాయికి చేరుకుంటున్నాయని ఆరోపించారు.

# ఎగుమతుల్లో తెలంగాణ జోరు

## దేశంలోనే 7వ పెద్ద రాష్ట్రంగా అవతరణ

- ఆర్బీఐ నివేదిక హైలైట్
- 36% గ్రోత్ నమోదు
- ఫార్మా రంగం బలం
- ఐటీ ఎగుమతుల ఊపు
- హైదరాబాద్ కీలక కేంద్రం
- తయారీ రంగం తోడు
- వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి
- గుజరాత్ అగ్రస్థానం
- చండీగఢ్ చివరి స్థానం




**న్యూస్ డెస్క్, 01 మే (ఇది కద నిజం):** రాష్ట్రం ఎగుమతుల రంగంలో దుమ్మురేపింది. గణనీయమైన వృద్ధిని సాధిస్తూ దేశంలో కీలకమైన స్థానాన్ని సంపాదించుకున్నది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) తాజాగా విడుదల చేసిన హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ఆన్ ఇండియన్ స్టేట్స్ 2024-25 నివేదిక ప్రకారం.. తెలంగాణ ఎగుమతుల విలువ ఒక్క ఏడాదిలోనే 5 వేల మిలియన్ డాలర్లకుపైగా పెరిగింది. ఇది రాష్ట్ర ఆర్థిక బలాన్ని, పరిశ్రమల సామర్థ్యాన్ని స్పష్టంగా చూపిస్తున్నది. ఆర్‌బీఐ గణాంకాల ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ నుంచి జరిగిన మొత్తం ఎగుమతుల విలువ 14,026 మిలియన్ డాలర్లు కాగా, 2024-25 నాటికి అది 19,123 మిలియన్ డాలర్లకు చేరింది. కేవలం ఒక ఏడాదిలోనే దాదాపు 36 శాతం వృద్ధి నమోదైంది. ఈ పెరుగుదలతో దేశవ్యాప్తంగా ఎక్కువ ఎగుమతులు చేసే రాష్ట్రాల జాబితాలో తెలంగాణకు ఏడో స్థానం లభించింది. ఇది రాష్ట్రానికి ఒక ముఖ్యమైన మైలురాయి అని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ఫార్మా, ఐటీ రంగాలకే పరిమితం కాకుండా..

ఐటీ, ఫార్మాస్యూటికల్ రంగాలు ఈ విజయానికి కారణంగా నిలిచాయి. రాష్ట్రం నుంచి ఎక్కువగా డ్రగ్ ఫార్ములేషన్లు, బల్క్ డ్రగ్స్, యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియెంట్స్, సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులు, ఐటీ సేవలు విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ కేంద్రంగా అభివృద్ధి చెందిన ఫార్మా క్లస్టర్లు, ఐటీ హబ్‌లు రాష్ట్ర ఎగుమతుల వృద్ధికి వెన్నెముకలా మారాయి. 2024-25లో ఐటీ ఉత్పత్తుల ఎగుమతుల్లో దేశవ్యాప్తంగా పెరుగుదల కనిపించింది. కానీ.. తెలంగాణలో ఐటీకి తోడు ఫార్మా రంగం సైతం సమానంగా బలంగా ఉండటంతో, రాష్ట్రానికి అత్యధిక వృద్ధి సాధ్యమైంది. ఫార్మా, ఐటీ రంగాలకే పరిమితం కాకుండా.. ఇంజినీరింగ్ సామగ్రి, రసాయనాలు, ఏరోస్పేస్ పరికరాలు వంటి తయారీ రంగ ఉత్పత్తులు కూడా తెలంగాణ నుంచి ఎగుమతి అవుతున్నాయి. అదేవిధంగా వ్యవసాయ రంగంలోనూ విత్తనాలు, బియ్యం, పత్తి వంటి ఉత్పత్తులు విదేశీ మార్కెట్లకు చేరుతున్నాయి. ఈ విభిన్న రంగాల భాగస్వామ్యం రాష్ట్ర ఎగుమతులకు స్థిరత్వాన్ని ఇస్తున్నది.

మిగతాది 2 లో..

# సినిమాల్లోకి రాబోతున్న మల్లారెడ్డి

- తన బయోపిక్ తానే నిర్మిస్తానంటూ సంచలన ప్రకటన




**న్యూస్ డెస్క్, 01 మే (ఇది కద నిజం):** తెలంగాణ రాజకీయాల్లో తనదైన స్పీచ్‌లతో, మేనరిజమ్‌తో నిత్యం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉండే వ్యక్తి మల్లారెడ్డి. ఎడ్యుకేషనలిస్ట్‌గా, రాజకీయ నాయకుడిగా అందరికీ సుపరిచితుడైన ఆయన, ఇప్పుడు సినిమాల్లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నారనే వార్త నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా ఈ విషయంపై స్పందించిన మల్లారెడ్డి.. తన సినీ ప్రయాణం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

# జీఎస్టీ వసూళ్లలో ఆల్‌టైమ్ రికార్డు

## ఏప్రిల్‌లో ఏకంగా రూ.2.43 లక్షల కోట్లు




**న్యూస్ డెస్క్, 01 మే (ఇది కద నిజం):** భారత ఆర్థిక వ్యవస్థ మరో భారీ మైలురాయిని అధిగమించింది. అంతర్జాతీయంగా పశ్చిమాసియా అలో యుద్ధ ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ, ఏప్రిల్ నెలలో జీఎస్టీ వసూళ్లు రికార్డు స్థాయిలో రూ.2.43 లక్షల కోట్లకు చేరుకున్నాయి. శుక్రవారం ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల ప్రకారం.ద.ఇది గత ఏడాది ఏప్రిల్‌లో వసూలైన రూ.2.23 లక్షల కోట్లతో పోలిస్తే ఇది 8.7 శాతం వృద్ధిని నమోదు చేసింది.రీఫండ్‌ల చెల్లింపుల తర్వాత, నికర జీఎస్టీ వసూళ్లు రూ. 2.11 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.ఇది గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 7.3 శాతం పెరుగుదల. ఈ నెలలో రీఫండ్‌ల పంపిణీ గణనీయంగా 19.3 శాతం పెరిగి రూ 31,793 కోట్లకు చేరుకుంది.

# భారీగా పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరలు




**న్యూస్ డెస్క్, 01 మే (ఇది కద నిజం):** పశ్చిమాసియా ఉద్రిక్తల నేపథ్యంలో పెరుగుతున్న ఇంధన ధరలతో సతమతమవుతున్న సామాన్యులు, ముఖ్యంగా హోటల్, వ్యాపార రంగాల వారికి ఆయిల్ కంపెనీలు భారీ షాకిచ్చాయి. ఈ మేరకు శుక్రవారం నుంచి 19 కేజీల కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధరను భారీగా పెంచాయి. ఒక్కో సిలిండర్‌పై ఏకంగా రూ.993 అదనపు భారాన్ని మోపాయి.

# విశాఖ తర్వాత కృష్ణా జిల్లానే నంబర్ 1

- పోలవరంపై క్లారిటీ ఇచ్చిన సీఎం చంద్రబాబు

**న్యూస్ డెస్క్, 01 మే (ఇది కద నిజం):** పెన్షన్ల పంపిణీని ప్రభుత్వం ఒక భారంగా కాకుండా బాధ్యతగా భావిస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గంలోని పమిడిముక్కలలో నిర్వహించిన 'పేదల సేవలో ప్రజా వేదిక' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెన్షన్ల పంపిణీతో పాటు పలు అభివృద్ధి పనులపై కీలక వ్యాఖ్యలు చేశారు.



Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
శనివారం 02-05-2026

# విశాఖ తర్వాత కృష్ణా జిల్లానే నంబర్ 1
# పోలవరంపై క్లారిటీ ఇచ్చిన సీఎం చంద్రబాబు

న్యూస్ డెస్క్, 01 మే (ఇది కద నిజం): పెన్షన్ల పంపిణీని ప్రభుత్వం ఒక భారంగా కాకుండా బాధ్యతగా భావిస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గంలోని పమిడిముక్కలలో నిర్వహించిన 'పేదల సేవలో ప్రజా వేదిక' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెన్షన్ల పంపిణీతో పాటు పలు అభివృద్ధి పనులపై కీలక వ్యాఖ్యలు చేశారు.

సంక్షేమానికి పెద్దపీట: ఏటా రూ.33 వేల కోట్లు

రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, పేదల రుణం తీర్చుకునేందుకు ప్రతినెలా ఒకటో తారీఖున పెన్షన్ల నిధులు సిద్ధంగా ఉంచుతున్నామని సీఎం తెలిపారు. దీనికోసం ఏటా రూ.33 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. "ప్రజల ముఖాల్లో సంతోషం చూస్తుంటే నా కష్టమంతా మర్చిపోతున్నా.. ఏపీకి పూర్వవైభవం తేవడమే నా లక్ష్యం" అని ఆయన ఆకాంక్షించారు.

పోలవరం ఒ అభివృద్ధిపై కీలక ప్రకటన

2027 గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. 2019లోనే కూటమి ప్రభుత్వం ఉండి ఉంటే పోలవరం ఇప్పటికే పూర్తయ్యేదని అభిప్రాయపడ్డారు. అలాగే బందరు పోర్టు పనులు 57 శాతం పూర్తయ్యాయని, విశాఖ తర్వాత రాష్ట్రానికి కృష్ణా జిల్లా ఆదాయ వనరుగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు.

వైసీపీపై విమర్శనాస్త్రాలు.. 'అది గొడ్డలి పార్టీ'

వైసీపీ పాలనపై విరుచుకుపడుతూ.. అది వైఎస్సార్ కాంగ్రెస్ కాదు, 'గొడ్డలి పార్టీ' అని ఎద్దేవా చేశారు. "వివేకాను వారే హత్య చేసి, కత్తి నా చేతిలో పెట్టి తప్పుడు ప్రచారం చేశారు. స్వాతంత్ర్యం తర్వాత ప్రజలకు మళ్లీ స్వేచ్ఛను తెచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదే" అని అన్నారు.

ఎమ్మెల్యేలకు హెచ్చరిక

పాలనలో అలసత్వం వహించే ప్రజాప్రతినిధులకు సీఎం గట్టి హెచ్చరిక జారీ చేశారు. ఎమ్మెల్యేలంతా సమర్థంగా పనిచేయాలని, నిరంతరం ప్రజల్లో ఉండాలని సూచించారు. పనిచేయని వారికి వచ్చే ఎన్నికల్లో అవకాశం ఉండదని స్పష్టం చేశారు. మహిళా సాధికారత, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లుగా లేబర్ అడ్డాలను తీర్చిదిద్దడం వంటి అంశాలను కూడా సీఎం ప్రస్తావించారు.

# జీఎస్టీ వసూళ్లలో ఆల్‌టైమ్ రికార్డు..
# ఏప్రిల్‌లో ఏకంగా రూ.2.43 లక్షల కోట్లు




న్యూస్ డెస్క్, 01 మే (ఇది కద నిజం): భారత ఆర్థిక వ్యవస్థ మరో భారీ మైలురాయిని అధిగమించింది. అంతర్జాతీయంగా పశ్చిమాసియా అలో యుద్ధ ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ, ఏప్రిల్ నెలలో జీఎస్టీ వసూళ్లు రికార్డు స్థాయిలో రూ.2.43 లక్షల కోట్లకు చేరుకున్నాయి. శుక్రవారం ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. ఇది గత ఏడాది ఏప్రిల్‌లో వసూలైన రూ.2.23 లక్షల కోట్లతో పోలిస్తే ఇది 8.7 శాతం వృద్ధిని నమోదు చేసింది. రీఫండ్‌ల చెల్లింపుల తర్వాత, నికర జీఎస్టీ వసూళ్లు రూ. 2.11 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. ఇది గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 7.3 శాతం పెరుగుదల. ఈ నెలలో రీఫండ్‌ల పంపిణీ గణనీయంగా 19.3 శాతం పెరిగి రూ 31,793 కోట్లకు చేరుకుంది.

దిగుమతుల జోరు..

దిగుమతుల ద్వారా వచ్చే స్థూల ఆదాయం 25.8 శాతం పెరిగి రూ.57,580 కోట్లకు చేరుకుంది. ఇదే సమయంలో దేశీయ జీఎస్టీ వసూళ్లు 4.3 శాతం వృద్ధితో రూ.1.85 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. దిగుమతులపై నికర జీఎస్టీ ఆదాయం 42.9 శాతం పెరగగా, దేశీయ నికర వసూళ్లలో కేవలం 0.3 శాతం మాత్రమే స్వల్ప పెరుగుదల కనిపించింది. 2025-26 పూర్తి ఆర్థిక సంవత్సరానికి గాను మొత్తం స్థూల జీఎస్టీ ఆదాయం 8.3 శాతం పెరిగి రూ. 22.27 లక్షల కోట్లకు చేరుకుంది. అదేవిధంగా నికర వసూళ్లు 7.1 శాతం పెరిగి రూ. 19.34 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. మొత్తం వసూళ్లలో మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్ వంటి ప్రధాన రాష్ట్రాలు నిలకడగా తమ వాటాను కొనసాగిస్తున్నాయి. మార్చి నెలలో కూడా నికర వసూళ్లు రూ.1.78 లక్షల కోట్లుగా నమోదు కాగా, తాజాగా ఏప్రిల్ నెలలో వచ్చిన వసూళ్లు ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చాయి.

# డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సీవీ ఆనంద్
# సంస్కరణల సారథికి పోలీసుల గౌరవ వందనం



న్యూస్ డెస్క్, 01 మే (ఇది కద నిజం): తెలంగాణ స్టేట్‌గా పోలీస్ బాస్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఉదయం డీజీపీ కార్యాలయానికి చేరుకున్న ఆయనకు పోలీసు ఉన్నతాధికారులు సాదరంగా ఆహ్వానం పలికారు. కార్యాలయ ఆవరణలో పోలీసుల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం నిర్ణీత సమయానికి తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు.

అనుభవజ్ఞుడైన అధికారిగా ముద్ర

1991 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి అయిన సీవీ ఆనంద్‌కు క్షేత్రస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు విశేషమైన అనుభవం ఉంది. కెరీర్ తొలినాళ్లలో ఉమ్మడి వరంగల్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో ఏఎస్పీ, ఎస్పీ గా విధులు నిర్వహించారు. గతంలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసి, క్లిష్ట పరిస్థితుల్లో శాంతిభద్రతలను సమర్థవంతంగా కాపాడారు. ఆ తర్వాత హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా, సైబరాబాద్ కమిషనర్‌గా, ట్రాఫిక్ కమిషనర్‌గా మరియు హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అత్యున్నత సేవలందించారు.

పోలీసు శాఖలో టెక్నాలజీకి ఆద్యుడు..

పోలీస్ శాఖలో సాంకేతికతను జోడించి వినూత్న మార్పులు తీసుకురావడంలో సీవీ ఆనంద్ గుర్తింపు పొందారు. ముఖ్యంగా ట్రాఫిక్ విభాగంలో ఆయన ప్రవేశపెట్టిన పలు పద్ధతులు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయి. ట్రాఫిక్ నిబంధనల అమలులో పారదర్శకత కోసం ఈ-చలాన్, అతివేగాన్ని అడ్డుకోవడానికి స్పీడ్ గన్స్ వ్యవస్థను తీసుకొచ్చారు. నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు రివర్సిబుల్ లేన్లు, ఫ్రీ లెఫ్ట్ వంటి విధానాలను అమలు చేసి వాహనదారుల ప్రయాణాన్ని సులభతరం చేశారు. తెలంగాణ పోలీస్ అడ్మినిస్ట్రేషన్‌లో తనదైన ముద్ర వేసిన సీవీ ఆనంద్, ఇప్పుడు పూర్తిస్థాయి డీజీపీగా రాష్ట్ర వ్యాప్తంగా ఎలాంటి పోలిసింగ్ విధానాలను అమలు చేస్తారోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# కార్మికుల శ్రమ సీఎంకు అర్థం కావట్లేదు
# ప్రభుత్వంపై మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్



న్యూస్ డెస్క్, 01 మే (ఇది కద నిజం): తెలంగాణ రాష్ట్రంలో కార్మికుల శ్రమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అర్థం కావడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. మే డే సందర్భంగా తెలంగాణ భవన్‌లో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని మండిపడ్డారు. కరోనా కష్టకాలంలో వలస కార్మికులను కేసీఆర్ ప్రభుత్వం ఆదుకుందని, వారిని కడుపులో పెట్టుకుని చూసుకున్నామని గుర్తు చేశారు. మున్సిపల్, విద్యాశాఖలను సీఎం తన వద్దే పెట్టుకున్నారని.. దీంతో ఆ వ్యవస్థలు కుప్పకూలే స్థాయికి చేరుకుంటున్నాయని ఆరోపించారు. ఎస్ఎల్బీసీ సొరంగం పనుల్లో చనిపోయిన కార్మికుల మృతదేహాలను కూడా వెలికితీయలేకపోయారని దుయ్యబట్టారు. అదేవిధంగా సిగాచి కంపెనీ ప్రమాదంలో చనిపోయిన కార్మికులను నేటికీ పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. హైడ్రా పేరుతో కార్మికుల ఇళ్లను రేవంత్ సర్కార్ కూల్చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం హోదాలో ఉన్న వ్యక్తి రాష్ట్రం దివాళా తీసిందని అనడం భావ్యమేనా అని కేటీఆర్ ప్రశ్నించారు.

కేంద్రం సామాన్యుల నడ్డి విరిచింది..

కేంద్ర ప్రభుత్వం కమర్షియల్ సిలిండర్ ధరను భారీగా పెంచిందని కేటీఆర్ విమర్శించారు. ఈ రకమైన నిర్ణయాలతో సామాన్యుడు జీవించే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హోటల్ కార్మికుల నడ్డి విరిచేలా కేంద్ర నిర్ణయం ఉందని ధ్వజమెత్తారు. గతంలో ఎవరూ ఇంత పెద్ద ఎత్తున గ్యాస్ ధరలను పెంచలేదని అన్నారు. ఈ ప్రభావం కార్మికులు, సామాన్యులపై ప్రతికూలంగా ఉంటుందని కేటీఆర్ తెలిపారు.

# సినిమాల్లోకి రాబోతున్న మల్లారెడ్డి
## తన బయోపిక్ తానే నిర్మిస్తానంటూ సంచలన ప్రకటన




న్యూస్ డెస్క్, 01 మే (ఇది కద నిజం): తెలంగాణ రాజకీయాల్లో తనదైన స్పీచ్‌లతో, మేనరిజమ్‌తో నిత్యం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉండే వ్యక్తి మల్లారెడ్డి. ఎడ్యుకేషనలిస్ట్‌గా, రాజకీయ నాయకుడిగా అందరికీ సుపరిచితుడైన ఆయన, ఇప్పుడు సినిమాల్లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నారనే వార్త నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా ఈ విషయంపై స్పందించిన మల్లారెడ్డి.. తన సినీ ప్రయాణం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దర్శకుడు హరీష్ శంకర్, పవన్ కళ్యాణ్ కాంబినేషన్‌లో వస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాలో విలన్ పాత్ర కోసం మల్లారెడ్డిని సంప్రదించినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ఆయన స్పందిస్తూ.. "విలన్ పాత్ర చేయమని అడిగారు, కానీ నేను వద్దని చెప్పాను. విలన్ అంటే ఫస్ట్ హాఫ్ లో హీరోని తిట్టాలి, సెకండ్ హాఫ్ లో హీరో దగ్గర దెబ్బలు తినాలి. ప్రజల్లో, నా స్టూడెంట్స్ ముందు అలా హీరోతో కొట్టించుకోవడం నాకు అస్సలు నచ్చదు.

అందుకే ఆ పాత్రను రిజెక్ట్ చేశాను" అని తనదైన శైలిలో వివరించారు. సినిమాల్లోకి రావడం ఖాయమని చెబుతూనే, తన బయోపిక్ గురించి ఒక క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. "నేను త్వరలోనే సినిమాల్లోకి వస్తా. నా జీవిత కథతో బయోపిక్ తీయాలని ఉంది. ఆ సినిమాను నేనే స్వయంగా నిర్మిస్తా. డైరెక్టర్ ఏ హీరో నా పాత్రకు సెట్ అవుతారని చెబితే వారినే పెడతాను. అలాగే ఆ సినిమాలో నేను కూడా ఒక పాత్రలో కనిపిస్తాను" అని మల్లారెడ్డి ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. మల్లారెడ్డి బయోపిక్ అంటే ఖచ్చితంగా అందులో ఆయన మార్క్ పంచ్‌లు, ఎంటర్‌టైన్‌మెంట్ గ్యారెంటీ అని సినీ ప్రియులు భావిస్తున్నారు. ప్రస్తుతం మల్లారెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. విలన్ గా వద్దన్నా, ఏదైనా మంచి క్యారెక్టర్ రోల్ వస్తే తప్పకుండా చేస్తానని ఆయన గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, వెండితెరపై ఆయనను ఎప్పుడు చూస్తామా అని నెటిజన్లు వెయిట్ చేస్తున్నారు.

# ఎగుమతుల్లో తెలంగాణ జోరు
# దేశంలోనే 7వ పెద్ద రాష్ట్రంగా అవతరణ




న్యూస్ డెస్క్, 01 మే (ఇది కద నిజం): రాష్ట్రం ఎగుమతుల రంగంలో దుమ్మురేపింది. గణనీయమైన వృద్ధిని సాధిస్తూ దేశంలో కీలకమైన స్థానాన్ని సంపాదించుకున్నది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) తాజాగా విడుదల చేసిన హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ఆన్ ఇండియన్ స్టేట్స్ 2024-25 నివేదిక ప్రకారం.. తెలంగాణ ఎగుమతుల విలువ ఒక్క ఏడాదిలోనే 5 వేల మిలియన్ డాలర్లకుపైగా పెరిగింది. ఇది రాష్ట్ర ఆర్థిక బలాన్ని, పరిశ్రమల సామర్థ్యాన్ని స్పష్టంగా చూపిస్తున్నది. ఆర్బీఐ గణాంకాల ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ నుంచి జరిగిన మొత్తం ఎగుమతుల విలువ 14,026 మిలియన్ డాలర్లు కాగా, 2024-25 నాటికి అది 19,123 మిలియన్ డాలర్లకు చేరింది. కేవలం ఒక ఏడాదిలోనే దాదాపు 36 శాతం వృద్ధి నమోదైంది. ఈ పెరుగుదలతో దేశవ్యాప్తంగా ఎక్కువ ఎగుమతులు చేసే రాష్ట్రాల జాబితాలో తెలంగాణకు ఏడో స్థానం లభించింది. ఇది రాష్ట్రానికి ఒక ముఖ్యమైన మైలురాయి అని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ఫార్మా, ఐటీ రంగాలకే పరిమితం కాకుండా..

ఐటీ, ఫార్మాస్యూటికల్ రంగాలు ఈ విజయానికి కారణంగా నిలిచాయి. రాష్ట్రం నుంచి ఎక్కువగా డ్రగ్ ఫార్ములేషన్లు, బల్క్ డ్రగ్స్, యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియెంట్స్, సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులు, ఐటీ సేవలు విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ కేంద్రంగా అభివృద్ధి చెందిన ఫార్మా క్లస్టర్లు, ఐటీ హబ్‌లు రాష్ట్ర ఎగుమతుల వృద్ధికి వెన్నెముకలా మారాయి. 2024-25లో ఐటీ ఉత్పత్తుల ఎగుమతుల్లో దేశవ్యాప్తంగా పెరుగుదల కనిపించింది. కానీ.. తెలంగాణలో ఐటీకి తోడు ఫార్మా రంగం సైతం సమానంగా బలంగా ఉండటంతో, రాష్ట్రానికి అత్యధిక వృద్ధి సాధ్యమైంది. ఫార్మా, ఐటీ రంగాలకే పరిమితం కాకుండా.. ఇంజినీరింగ్ సామగ్రి, రసాయనాలు, ఏరోస్పేస్ పరికరాలు వంటి తయారీ రంగ ఉత్పత్తులు కూడా తెలంగాణ నుంచి ఎగుమతి అవుతున్నాయి. అదేవిధంగా వ్యవసాయ రంగంలోనూ విత్తనాలు, బియ్యం, పత్తి వంటి ఉత్పత్తులు విదేశీ మార్కెట్లకు చేరుతున్నాయి. ఈ విభిన్న రంగాల భాగస్వామ్యం రాష్ట్ర ఎగుమతులకు స్థిరత్వాన్ని ఇస్తున్నది.

గుజరాత్ అత్యధికం.. చండీగఢ్ అత్యల్పం

దేశవ్యాప్తంగా చూస్తే గుజరాత్ రాష్ట్రం ఎగుమతుల్లో అగ్రస్థానంలో కొనసాగుతున్నది. 2017-18లో సుమారు 70 వేల మిలియన్ డాలర్ల ఎగుమతులు చేసిన గుజరాత్.. 2024-25 నాటికి 1,16,332 మిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులను నమోదు చేసింది. అయితే.. మూడేళ్లుగా అక్కడ ఎగుమతుల విలువల్లో కొంత తగ్గుదల కనిపిస్తుండడం గమనార్హం. 2022-23లో 1.46 లక్షల మిలియన్ డాలర్లుగా ఉన్న ఎగుమతులు, తరువాతి సంవత్సరాల్లో క్రమంగా తగ్గాయి. ఇక కేంద్రపాలిత ప్రాంతమైన చండీగఢ్‌లో దేశంలోనే అత్యల్ప ఎగుమతులు నమోదయ్యాయి. 2024-25లో అక్కడి నుంచి జరిగిన మొత్తం ఎగుమతుల విలువ కేవలం 14 మిలియన్ డాలర్లు మాత్రమే. తెలంగాణ కంటే ఎక్కువ ఎగుమతుల విలువ కలిగిన రాష్ట్రాలుగా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తరప్రదేశ్ ముందు వరుసలో ఉన్నాయి.

# భారత్ పై భారీ ఉగ్రదాడికి పాక్ కుట్ర.. మాస్టర్ మైండ్ మునీర్?: హెచ్చరించిన నిఘా వర్గాలు

న్యూస్ డెస్క్, 01 మే (ఇది కద నిజం): పొరుగు దేశం పాకిస్థాన్ మరోసారి భారత్‌పై దుశ్చర్యకు ఒడిగట్టేలా కనిపిస్తోంది. తీవ్ర నిరాశలో ఉన్న పాక్ సైన్యం, భారత భూభాగంపై సాహసోపేతమైన దాడికి ప్రయత్నిస్తున్నట్లు నిఘా వర్గాల విశ్లేషణలు హెచ్చరిస్తున్నాయి. ముఖ్యంగా జమ్మూ కాశ్మీర్‌ను లక్ష్యంగా చేసుకుని, తద్వారా అమెరికాను ఈ వివాదంలోకి లాగాలని పాక్ ప్లాన్ చేస్తోందని షిల్లాంగ్ టైమ్స్ వెల్లడించింది.

పాక్ చిరకాల వాంఛే అసలు లక్ష్యం

గతంలో 'ఆపరేషన్ సిందూర్' సమయంలో భారత్ ఏ విధంగానైతే ధీటుగా స్పందించిందో, ఇప్పుడు కూడా భారత్ అలాగే ప్రతీకారం తీర్చుకోవాలని పాక్ కోరుకుంటోంది. భారత్ ఎదురుదాడి చేస్తే, ఆ సాకుతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఉన్న సంబంధాలను వాడుకుని అంతర్జాతీయ జోక్యాన్ని కోరాలని పాక్ భావిస్తోంది. కాశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయ వేదికపైకి తీసుకురావాలనేది పాకిస్థాన్ చిరకాల వాంఛ. అయితే.. ఆర్టికల్ 370 రద్దు తర్వాత కాశ్మీర్ తమ అంతర్గత విషయమని భారత్ ఇప్పటికే ప్రపంచ దేశాలకు స్పష్టం చేసింది.

అసిమ్ మునీర్ రాజకీయ ఆకాంక్షలు

పాక్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ ప్రతిష్ట ప్రస్తుతం ప్రమాదంలో ఉంది. అమెరికా-ఇరాన్ మధ్య మధ్యవర్తిత్వం వహించాలని ఆయన చేసిన ప్రయత్నాలు ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. దీంతో తన దేశంలో పెరుగుతున్న ఒత్తిడిని తగ్గించుకోవడానికి భారత్‌పై ఏదైనా పెద్ద దాడి చేయాలని ఆయన చూస్తున్నారు. అంతేకాకుండా, పాకిస్థాన్ అధ్యక్ష పీఠాన్ని అధిష్టించాలని ఆయన కలలు కంటున్నారు. కాశ్మీర్ అంశాన్ని రగిలించడం ద్వారా తాను దేశ రక్షకుడినని ప్రజలకు చాటిచెప్పాలని మునీర్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.

మునీర్ ద్విముఖ వ్యూహం

మునీర్ ప్రస్తుతం రెండు రకాల వ్యూహాలను అమలు చేస్తున్నారు. స్థానిక ఉగ్ర మాడ్యూల్స్ తో లోయలో చిన్న చిన్న దాడులు చేయించాలని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. దీనివల్ల పర్యాటక రంగం దెబ్బతినడమే కాకుండా, సరిహద్దుల వద్ద ఉన్న భద్రతా దళాల దృష్టి లోపలికి మళ్లుతుంది. భద్రతా దళాల దృష్టి మళ్లిన తర్వాత, సరిహద్దుల్లోని



లాంచ్ ప్యాడ్‌ల వద్ద వేచి ఉన్న పాక్ ఉగ్రవాదులను చొప్పించి పెద్ద ఎత్తున దాడి చేయాలన్నది నెక్స్ట్ ప్లాన్ గా ఉన్నట్లు తెలుస్తోంది. భారత సైన్యం ప్రతీకార దాడి చేస్తే, పాక్ తన భూభాగంలోని ఉగ్ర మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నా పర్వాలేదని భావిస్తోంది. తద్వారా ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించి కాశ్మీర్ అంశంపై మధ్యవర్తిత్వం కోరవచ్చనేది మునీర్ ఆడుతున్న ప్రమాదకరమైన గేమ్ గా జాతీయ మీడియా పేర్కొంది.

# భారీగా పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరలు

న్యూస్ డెస్క్, 01 మే (ఇది కద నిజం): పశ్చిమాసియా ఉద్రిక్తల నేపథ్యంలో పెరుగుతున్న ఇంధన ధరలతో సతమతమవుతున్న సామాన్యులు, ముఖ్యంగా హోటల్, వ్యాపార రంగాల వారికి ఆయిల్ కంపెనీలు భారీ షాకిచ్చాయి. ఈ మేరకు శుక్రవారం నుంచి 19 కేజీల కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధరను భారీగా పెంచాయి. ఒక్కో సిలిండర్‌పై ఏకంగా రూ.993 అదనపు భారాన్ని మోపాయి. ఈ భారీ పెంపుతో దేశవ్యాప్తంగా కమర్షియల్ సిలిండర్ ధరలు మూడు వేల మార్కును దాటేశాయి. హైదరాబాద్‌లో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర ధర రూ.3,069కు చేరింది. ఇక దేశ రాజధాని న్యూఢిల్లీలో రూ.3,071.50 వద్ద ఉంది. గత నెలలో కూడా కమర్షియల్ సిలిండర్‌పై రూ.115 పెంచిన కంపెనీలు, ఈసారి ఏకంగా వెయ్యి రూపాయలకు దగ్గరగా ధరను పెంచడం గమనార్హం.

డొమెస్టిక్ గ్యాస్ ధరలు యథాతథం..

అయితే, సాధారణ ప్రజలకు మాత్రం ఊరటనిస్తూ 14.2 కేజీల గృహ వినియోగ సిలిండర్ ధరలో ఆయిల్ కంపెనీలు ఎటువంటి మార్పులు చేయలేదు. అయితే, గత నెలలో డొమెస్టిక్ సిలిండర్‌పై రూ.60 పెరిగిన విషయం తెలిసిందే. ప్రస్తుతం గృహ వినియోగదారులకు పాత ధరలే వర్తించనున్నాయి. 5 కేజీల ఫ్రీ ట్రేడ్ సిలిండర్ ధరపై రూ.261 పెంచారు. ప్రస్తుతం అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతలు ఇంధన ధరలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా ఇరాన్ - అమెరికా మధ్య యుద్ధ వాతావరణం, పశ్చిమాసియాలో నెలకొన్న అనిశ్చితి కారణంగా ప్రపంచవ్యాప్తంగా గ్యాస్ సరఫరాకు ఆటంకం కలిగింది. 'స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్' గుండా ఎల్పీజీ దిగుమతులు నిలిచిపోవడంతో దేశంలో గ్యాస్ కొరత ఏర్పడిందని, అందుకే ఈ స్థాయిలో రేట్లు పెంచాల్సి వచ్చిందని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# సీపీఐ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మే డే




ఇది కద నిజం, కుక్కునూరు: ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కుక్కునూరు మండలంలో శుక్రవారం మే డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సీపీఐ అనుబంధ కార్మిక సంఘాలు ఏఐటీయూసీ, భగత్ సింగ్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో జెండాలు ఎగురవేశారు. సీతారామనగరం, బండారిగూడెం, చీరవల్లి, కుక్కునూరు మండల కేంద్రంలో భారీ స్థాయిలో ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కుక్కునూరు కన్వీనర్ కొన్నె లక్ష్మయ్య మాట్లాడుతూ.. పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవాలంటే కార్మికులంతా ఐక్యమత్యంగా ఉన్నప్పుడు మాత్రమే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా శ్యామల, మడిపల్లి రమణయ్య, పల్లెల భిక్షం, వేకువ సోమరాజు, మడకం నవీన్, సోడే నగేష్, ఉంగా, సోడే రమేష్, ఆటో యూనియన్ అధ్యక్షులు ఖాదర్, సారంగి శౌర్య తదితరులు పాల్గొన్నారు.

# మే డే రోజే ప్రమాదం..ఫార్మా ల్యాబ్‌లో పేలిన రియాక్టర్.. కార్మికులకు గాయాలు



న్యూస్ డెస్క్, 01 మే (ఇది కద నిజం): కార్మిక దినోత్సవం రోజున ఫార్మాల్యాబ్‌లో రియాక్టర్ పేలి ఇద్దరు కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. జిల్లాలోని చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ శివారులోని నోష్ ఫార్మా ల్యాబ్ లోని బ్లాక్ 3లో రియాక్టర్ పేలింది . బ్లాక్‌లో 9 మంది కార్మికులకు గాయాలయ్యాయి. ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఇదే ఫార్మా కంపెనీలో ఏప్రిల్ 9న రెండో బ్లాక్‌లో రియాక్టర్ పేలి ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. నెలరోజులు కూడా గడవకుండానే రెండు ప్రమాదాలు జరిగాయని కార్మికుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# మే డే స్ఫూర్తితో హక్కుల సాధనకు కార్మికులు ఉద్యమించాలి

**సిపిఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు, మండల కార్యదర్శి కన్యగారి నర్సింహారెడ్డి పిలుపు**



ఇది కద నిజం, రాజేంద్రనగర్:ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే స్ఫూర్తితో కార్మికులు తమ హక్కుల సాధన కోసం ప్రస్తుత వ్యవస్థపై ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు మరియు మండల కార్యదర్శి కన్యగారి నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్ మండల కేంద్రంలో ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎండి సలీం, సయ్యద్ కాజా అధ్యక్షతన 141వ మే డే ఉత్సవాలు అత్యంత ఘనంగా జరిగాయి. రాజేంద్రనగర్ మండల కార్యాలయంతో పాటు చౌరస్తా, చింతల్ మెట్, ఎర్రబోడ, మైలార్ దేవరపల్లి తదితర ప్రాంతాల్లో ఎర్రజెండాను ఆవిష్కరించి కార్మిక లోకానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నో పోరాటాలు మరియు త్యాగాల ద్వారా సాధించుకున్న కార్మిక హక్కులు నేడు ప్రపంచీకరణ చేతుల్లో కీలుబొమ్మలుగా మారిన ప్రభుత్వాల వల్ల ప్రమాదంలో పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా 140 ఏళ్ల క్రితం సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని రద్దు చేసి, 12 గంటల పని విధానాన్ని తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని, దీనిని అడ్డుకోవడానికి కార్మికులంతా ఎర్రజెండా నీడలో ఏకమై తెగించి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు జే. ఆనంద్ గౌడ్, గండిపేట్ స్వామి, మండల సహాయ కార్యదర్శి జె. విజయ ఆనంద్ గౌడ్, కార్యాలయ కార్యదర్శి జి. సత్యం, భారత జాతీయ మహిళా సమైక్య మండల అధ్యక్షురాలు మునేశ్వరి, సిపిఐ నాయకులు సిహెచ్. నర్సిరెడ్డి, సదానంద గౌడ్, పాండు, సాబీర్ అలీ భాయ్, కృష్ణ, శాంతమ్మ, పుష్ప, వాణి, మౌనిక, జ్యోతి, బుజ్జి, జిలాని, శ్రీనివాస్, జంగయ్య, రాజయ్య, శంకర్ చారి, ఏఐవైఎఫ్ నాయకులు రాణి, నవీన్ కుమార్, ఉదయ్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# టీజీ స్పోర్ట్స్ స్కూల్‌లో ముగిసిన రాష్ట్ర స్థాయి క్రీడా ఎంపికలు

- మౌలిక సదుపాయాల అభివృద్ధికి చైర్మన్ హామీ



ఇది కద నిజం:టీజీ స్పోర్ట్స్ స్కూల్‌లో గత ఐదు రోజులుగా కొనసాగుతున్న రాష్ట్ర స్థాయి క్రీడా ఎంపికల ప్రక్రియ మే 1, 2026 నాటితో విజయవంతంగా ముగిసింది. చివరి రోజైన ఐదవ రోజున జోన్-5 పరిధిలోని వికారాబాద్, నారాయణపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, మహబూబ్‌నగర్ మరియు జోగులాంబ గద్వాల్ జిల్లాల నుండి మొత్తం 125 మంది విద్యార్థులు (59 మంది బాలికలు, 66 మంది బాలురు) ఉత్సాహంగా పాల్గొన్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివ సేనా రెడ్డి ఈ ఎంపిక ప్రక్రియను స్వయంగా పరిశీలించి, కోచ్‌లు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో మాట్లాడి అక్కడి సౌకర్యాలపై ఆరా తీశారు. స్పోర్ట్స్ స్కూల్ ఓఎస్డీ (OSD) మమత పర్యవేక్షణలో, స్పోర్ట్స్ అథారిటీ కోచ్‌లు, డీఎంహెచ్ఓ కార్యాలయ వైద్య బృందం మరియు పోలీస్ సిబ్బంది సహకారంతో విద్యార్థుల స్క్రీనింగ్ అత్యంత పారదర్శకంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, వచ్చే విద్యాసంవత్సరం నాటికి పాఠశాలలో సింథటిక్ ట్రాక్, స్విమ్మింగ్ పూల్, ఫుట్‌బాల్ గ్రౌండ్ గ్రాసింగ్, మల్టీ పర్పస్ హాల్ మరియు స్కూల్ బస్ వంటి అత్యాధునిక మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. జిల్లాల వారీగా వికారాబాద్ నుండి 17 మంది, నారాయణపేట నుండి 21 మంది, నాగర్ కర్నూల్ నుండి 23 మంది, వనపర్తి నుండి 25 మంది, మహబూబ్‌నగర్ నుండి 18 మంది మరియు జోగులాంబ గద్వాల్ నుండి 20 మంది విద్యార్థులు ఈ చివరి రోజు ఎంపికల్లో పాల్గొనడంతో ఈ ఐదు రోజుల ఎంపికల ప్రక్రియ ఘనంగా ముగిసింది.

# చదువుల తల్లులకు టీడీపీ అధ్యక్షుడు నగదు ప్రోత్సాహం

- మండల స్థాయి ర్యాంకులు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు
- విద్యార్థినులను సత్కరించిన కూటమి నాయకులు





ఇది కద నిజం, కుక్కునూరు: గురువారం విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కూటమి నాయకులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం దాచారం పంచాయతీలో నిర్వహించిన ప్రత్యేకమైన కార్యక్రమంలో కుక్కునూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ములిశెట్టి నాగేశ్వరావు (నాగు) 584 మార్కులతో మండల స్థాయిలో ఫస్ట్ ర్యాంకు సాధించిన అంబటి సాక్షికి రూ. 5 వేలు, 558 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచిన పోచారపు జెర్సీకి రూ. 3 వేలు, 540 మార్కులు సాధించిన కోమాళ్ల జ్ఞాన దీపికకు రెండున్నర వేల రూపాయలు అందించడంతో పాటు శాలువాలు కప్పి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేదరికాన్ని అధికమించి చదువుల్లో రాణిస్తున్న ఈ బాలికలు మిగతా విద్యార్థిని విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తారని, ఈ బాలికలను స్ఫూర్తిగా తీసుకొని బాలురు కూడా చదువుల్లో రాణించాలని సూచించారు. లోకేష్ విద్యా శాఖ మంత్రిగా వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల పనితీరు మెరుగుపడిందని అన్నారు. ఆ తర్వాత జనసేన మండల అధ్యక్షులు యుగంధర్ మాట్లాడుతూ.. బాలబాలికలు చెడు వ్యసనాలకు దూరంగా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం కుక్కునూరు మాజీ ఉప సర్పంచ్ పిచ్చుక రాజు మాట్లాడుతూ.. చదువులు, రాజకీయాలు, ఉద్యోగాల్లో మహిళల స్థానం పెరగాలని, మహిళలే మహరాణులుగా రాణించాలని మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపు మేరకు ఈ బాలికలు అన్ని రంగాల్లో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి బొల్లు కృష్ణార్జునరావు, సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ, చుంచు సత్యనారాయణ, సరిహద్దు సత్యనారాయణ, దాచారం మాజీ సర్పంచ్ రామకృష్ణ, హైస్కూల్ విద్యా కమిటి ఛైర్మన్ నాగరాజు, బీజేపీ నాయకులు మణికంఠ, జనసేన నాయకులు మంత్రి గోపాలకృష్ణ, మోదంపురం వెంకన్న బాబు, లక్ష్మణ స్వామి, సీతారామయ్య, గరిగ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రక్షణ సేనలోకి మాజీ మంత్రి బోడ జనార్దన్

- టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతో భేటీ
- త్వరలోనే అనుచరులతో కలిసి పార్టీలో చేరనున్న మాజీ మంత్రి



ఇది కద నిజం,హైదరాబాద్ :మాజీ మంత్రి, సీనియర్ నాయకుడు బోడ జనార్దన్ తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) లో చేరనున్నారు. శుక్రవారం బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిశారు. త్వరలోనే తన అనుచరులతో కలిసి టీఆర్ఎస్ లో చేరుతానని తెలిపారు. సింగరేణి బొగ్గు గనుల ప్రాంతంలో టీఆర్ఎస్ ను బలోపేతం చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. బోడ జనార్దన్ ప్రస్తుత మంచిర్యాల జిల్లా చెన్నూరు శాసన సభ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఎన్ టీ రామారావు ప్రభుత్వంలో కార్మిక శాఖ మంత్రిగా పని చేశారు.

# బాధిత కుటుంబాలకు అండగా యువ నేత తీగుల్ల రామేశ్వర్ గౌడ్



ఇది కద నిజం,సికింద్రాబాద్: కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడమే లక్ష్యంగా సికింద్రాబాద్ బీఆర్ఎస్ యువ నేత తీగుల్ల రామేశ్వర్ గౌడ్ తన వంతు సామాజిక బాధ్యతను చాటుకుంటున్నారు. ఇటీవల ప్రమాదవశాత్తు భవనం పైనుండి కింద పడి గాయపడి, ప్రస్తుతం కోలుకుంటున్న సంజీవ పురం ప్రాంతానికి చెందిన రాజును శుక్రవారం రామేశ్వర్ గౌడ్ స్వయంగా పరామర్శించి, వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా, అనారోగ్యంతో కుటుంబ పెద్దను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న నామాలగుండు ప్రాంతానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు సతీష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి కూడా ఆర్థిక తోడ్పాటును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా ఉండేందుకు తన వంతు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. యువ నేత చొరవను స్థానిక ప్రజలు అభినందించారు.


# ఓటర్ల జాబితా సవరణ కేంద్రాన్ని పరిశీలించిన పద్మారావు గౌడ్




ఇది కద నిజం, సికింద్రాబాద్ : చిలకలగూడా లో ఏర్పాటు చేసిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్. ఐ. ఆర్. హెల్ప్ డెస్క్) ను సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ఓటర్ల పేర్ల ను తొలగిస్తే సహించ బోమని, పార్టీ శ్రేణులు, అధికారులు సమన్వయంగా ఈ ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో జీ. హెచ్.ఎం.సి. పట్టణ ప్రణాళికాధికారి సాయి బాబా, బీ. ఆర్. ఎస్. యువ నేత కిశోర్ కుమార్, సమన్వయకర్త రాజా సుందర్ అధికారులు, నేతలు పాల్గొన్నారు.

# గాజులరామారంలో ప్రభుత్వ భూమి బహిరంగ విక్రయం

- హైడ్రా కూల్చిన చోటే మళ్ళీ నిర్మాణాలు
- కోటి పది లక్షలకే బేరం!
- సస్పెండ్ అయిన వీఆర్ఏ హస్తం?




ఇది కద నిజం, కుత్బుల్లాపూర్: ప్రభుత్వ స్థలాల రక్షణకు ఒకవైపు 'హైడ్రా' (HYDRA) కఠిన చర్యలు తీసుకుంటుంటే, మరోవైపు కబ్జాదారులు బరితెగించి సర్కారు భూములను బహిరంగంగానే విక్రయిస్తున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్వే నంబర్ 329లోని సుమారు 240 గజాల ప్రభుత్వ స్థలాన్ని కేవలం ఒక కోటి పది లక్షల రూపాయలకే విక్రయిస్తున్న వ్యవహారం తాజాగా వెలుగులోకి వచ్చింది. రాధాకృష్ణ దేవాలయం వెనుక వైపు, వీనస్ రాక్ పక్కన ఉన్న ఈ వివాదాస్పద స్థలంలో ప్రస్తుతం చకచకా మూడు గదుల నిర్మాణం జరుగుతోంది. గతంలో ఇదే ప్రదేశంలో అక్రమంగా నిర్మించిన ఇళ్లను రెవెన్యూ శాఖ మరియు హైడ్రా అధికారులు కూల్చివేసినప్పటికీ, ఇప్పుడు మళ్ళీ ఇబ్రాహీం మరియు సస్పెండ్ అయిన వీఆర్ఏ వాసు అనే వ్యక్తులు కలిసి ఈ భూదందాకు తెరలేపడం చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం కూల్చివేసిన చోటే తిరిగి నిర్మాణాలు చేపట్టి కోట్లకు విక్రయించేందుకు సిద్ధమవుతున్న ఈ కబ్జాదారులపై అధికారులు వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# పార్టీ, కార్మిక జెండాలు ఎగురవేసిన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



ఇది కద నిజం,హైదరాబాద్ : ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే వేడుకలను శుక్రవారం బంజారాహిల్స్ లోని తెలంగాణ రాష్ట్ర సేన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మే డే జెండాతో పాటు కార్మిక జెండాను ఆవిష్కరించారు. కార్మికులు, కర్షకులకు 'మే' డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్మిక అమరవీరులకు నివాళులు అర్పించారు. మే డే వేడుకల్లో ఆటో యూనియన్ నాయకులు, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, తెలంగాణ రక్షణ సేన, తెలంగాణ జాగృతి నాయకులు పాల్గొన్నారు.

# 'బాల్ కేసరి' రేవనను సన్మానించిన కాంగ్రెస్ ఇంచార్జి పులిపాటి రాజేష్ కుమార్




ఇది కద నిజం,బహదూర్పుర: గచ్చిబౌలిలో నిర్వహించిన రెండవ రాష్ట్ర పూలే-అంబేద్కర్ రెస్లింగ్ (మల్ల యుద్ధం) పోటీలలో బహదూర్పుర నియోజకవర్గం, హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన కుమారి నేరెరోళ్ల రేవన 'బాల్ కేసరి' బిరుదును గెలుచుకోవడం పట్ల కాంగ్రెస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి పోటీదారులు పాల్గొన్న ఈ పోటీలో, ఒక నిరుపేద కుటుంబానికి చెందిన రేవన విజేతగా నిలవడం పాతబస్తీకి ఎంతో గర్వకారణమని బహదూర్పుర నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి పులిపాటి రాజేష్ కుమార్ కొనియాడారు. రేవన విజయం సాధించి తన నివాసానికి చేరుకున్న సందర్భంగా, రాజేష్ కుమార్ సీనియర్ నాయకులు జి. కన్నయ్య లాల్‌తో కలిసి ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రేవన భవిష్యత్తులో మరిన్ని గొప్ప విజయాలు సాధించి తన తల్లిదండ్రులైన సురేష్-మాధవికి, ఈ ప్రాంతానికి మరియు దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడాకారిణి రేవనకు కాంగ్రెస్ పార్టీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆయన ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

# మెట్టుగూడ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్




ఇది కద నిజం, సికింద్రాబాద్: విద్యలో ప్రతిభ కనబరిచే వారిని ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. పదవ తరగతి (ఎస్.ఎస్.సీ.) పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన మెట్టుగూడ ప్రాంతానికి చెందిన ఎస్.వీ.ఆర్.ఎస్. ట్యుటోరియల్ విద్యార్థులను శుక్రవారం సీతాఫలమండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రిన్సిపాల్ రాజేష్ కాలేరు నేతృత్వంలో విచ్చేసిన 57 మంది విద్యార్థులను పద్మారావు గౌడ్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను అభినందించారు. భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యువ నేత తీగుల్ల కిశోర్ కుమార్, మాజీ కార్పొరేటర్ రాసూరి సునీత మరియు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# వంగలపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణంపై జిల్లా కలెక్టర్ సమీక్ష

- నిధుల వృథా కాకుండా సమన్వయ నిర్ణయం



ఇది కద నిజం, హన్మకొండ: దక్షిణ మధ్య రైల్వే అభివృద్ధి పనుల్లో భాగంగా వంగలపల్లి – కరుణాపురం మధ్య నిర్మించతలపెట్టిన రోడ్డు ఓవర్ బ్రిడ్జ్ అంశంపై హన్మకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్ పాయ్, ఐఏఎస్ గారి ఆధ్వర్యంలో కుడా (KUDA) కార్యాలయంలో కీలక సమావేశం జరిగింది. ధర్మసాగర్ మండలం వంగలపల్లి లెవల్ క్రాసింగ్ (LC-54) వద్ద రైల్వే శాఖ ప్రతిపాదించిన బ్రిడ్జికి సమీపంలోనే కుడా మాస్టర్ ప్లాన్ రింగ్ రోడ్డు కూడా వస్తుండటంతో, ఒకే చోట రెండు ఓవర్ బ్రిడ్జిల వల్ల ప్రభుత్వ ధనం వృథా అవుతుందని అధికారులు గుర్తించారు. దీనిని నివారించి ప్రజలకు, ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యం కల్పించేలా రైల్వే, కుడా, నేషనల్ హైవే, మరియు ఆర్ అండ్ బి అధికారులు సమన్వయంతో చర్చించారు. ఈ కార్యక్రమంలో రైల్వే డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ కౌశల్ పాండే, భూసేకరణ నిపుణులు పి. దేవరాజు, కుడా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ అజిత్ రెడ్డి, ఏపీఓ కె. శంకర్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, ఎన్.హెచ్ లింగయ్య మరియు రెవెన్యూ అధికారులు పాల్గొని బ్రిడ్జి అలైన్‌మెంట్, అభివృద్ధి పనులపై సుదీర్ఘంగా చర్చించారు.




# అతన్ని కలవడం నా పెద్ద తప్పు



బుల్లితెర నటి, సోషల్ మీడియా సెన్సేషన్ అషు రెడ్డి గత కొన్ని రోజులుగా ఏదో ఒక వివాదంతో వార్తల్లో నిలుస్తూనే ఉంది. తాజాగా ఆమె తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు ఇంటర్నెట్‌లో తెగ వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా తన మాజీ ప్రియుడి గురించి ఆమె ఆవేదన వ్యక్తం చేయడం గమనార్హం. జబర్దస్త్ వర్ష హోస్ట్ చేసిన ఒక షోలో పాల్గొన్న అషు రెడ్డి, తన జీవితంలో చేసిన అతిపెద్ద తప్పు గురించి బయటపెట్టింది. "ఆ ఒక్క రోజు పని మీద బయటకు వెళ్ళినప్పుడు, నా మాజీ ప్రియుడిని కలవకుండా ఉండి ఉంటే బాగుండేది" అని ఆమె పశ్చాత్తాపం వ్యక్తం చేసింది. అతడిని కలవడం వల్లే తన జీవితంలో ఇన్ని సమస్యలు వచ్చాయని ఆవేదన చెందింది. ఒక ఇంటర్వ్యూ వల్ల కూడా తనకు ఇబ్బందులు ఎదురయ్యాయని, ఆ రోజు తీసుకున్న నిర్ణయం తనను ఇప్పటికీ వేధిస్తోందని చెప్పుకొచ్చింది.

ఈ వివాదాల వల్ల తన కంటే తన తల్లిదండ్రులు ఎక్కువగా బాధపడుతున్నారని అషు ఎమోషనల్ అయ్యింది. "నేను చేసిన తప్పులకు ఎవరైనా నన్ను ఏమైనా అంటే పడతాను. కానీ, అపార్ట్‌మెంట్లలో నా గురించి తప్పుగా మాట్లాడుతుంటే నా తల్లిదండ్రులు తట్టుకోలేకపోతున్నారు. వారు ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోవడం నాకు ఇష్టం లేదు" అని కన్నీరు పెట్టుకుంది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, ఇంతకీ ఆ మాజీ ప్రియుడు ఎవరు? అని నెటిజన్లు ఆరా తీస్తున్నారు. మరోవైపు, హైదరాబాద్‌కు చెందిన ఎన్నారై ధర్మేంద్ర వద్ద రూ. 9.35 కోట్లు తీసుకుని మోసం చేసిందనే ఆరోపణలపై అషు రెడ్డి ఇప్పటికే స్పందించింది. తన పరువుకు భంగం కలిగించేలా వార్తలు ప్రసారం చేయకూడదని ఆమె హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై స్పందించిన న్యాయస్థానం, ఆమె వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీసే కథనాలను ప్రసారం చేయవద్దని మీడియాకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అటు కోర్టు గొడవలు, ఇటు వ్యక్తిగత జీవితంలోని బాధలతో అషు రెడ్డి ప్రస్తుతం గడ్డు కాలాన్ని ఎదుర్కొంటోంది.

# మాస్ కాంబో ఖరారు




నందమూరి అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. నందమూరి బాలకృష్ణ మరియు స్టార్ డైరెక్టర్ కొరటాల శివ కలయికలో రాబోతున్న క్రేజీ ప్రాజెక్ట్ ఎన్బీకే112 అధికారికంగా ఖరారైంది. ఈ చిత్రానికి సంబంధించిన అనౌన్స్మెంట్ రావడంతో.. సోషల్ మీడియాలో సందడి మొదలైంది. బాలకృష్ణ అంటేనే మాస్ జాతర. ఆయన డైలాగ్ డెలివరీ స్క్రీన్ ప్రెజెన్స్ థియేటర్లలో పూనకాలు తెప్పిస్తాయి. మరోవైపు కొరటాల శివ తన చిత్రాల్లో బలమైన సామాజిక అంశాలను అంతర్లీనంగా ఉంచుతూనే హీరోలను ఎంతో హుందాగా చూపిస్తారు.

ఈ ఇద్దరు దిగ్గజాల కలయికలో సినిమా వస్తోందంటే, అది కేవలం యాక్షన్ డ్రామా మాత్రమే కాకుండా ఒక పవర్‌ఫుల్ మెసేజ్ ఓరియెంటెడ్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. ప్రస్తుతం బాలయ్య ఫుల్ ఫామ్‌లో ఉండటం, అలాగే కొరటాల శివ చివరగా 'దేవర'తో బిగ్గెస్ట్ హిట్ అందుకోవడంతో, ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఎస్ఎల్వీ సినిమాస్ మరియు యువసుధ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం.. ఒక అద్భుతమైన కథాంశంతో రాబోతోందని అనౌన్స్మెంట్‌తోనే అర్థమవుతోంది. బాలయ్య నటవిశ్వరూపం, కొరటాల మేకింగ్ స్టైల్ కలిస్తే థియేటర్లలో పూనకాలేనని నందమూరి అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన నటీనటులు మరియు ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను అధికారికంగా ప్రకటించనున్నారు. మరి బాలయ్యతో కొరటాల ఎలాంటి మాస్ ట్రీట్ ఇస్తాడో చూడాలి.

# మౌనీ రాయ్ సర్జరీ రచ్చ



బాలీవుడ్ గ్లామర్ బ్యూటీ మౌనీ రాయ్ చుట్టూ గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో జరుగుతున్న సర్జరీ వివాదం ఇప్పుడు ఇండస్ట్రీలో పెద్ద చర్చకు దారితీసింది. మౌనీ రాయ్ తన లుక్ విషయంలో చేసిన మార్పులపై నెటిజన్లు దారుణంగా ట్రోల్ చేస్తుండటంతో, ఆమెకు మద్దతుగా నటి పవిత్ర పునియా రంగంలోకి దిగింది. ఇటీవల 'ది డెవిల్ వేర్స్ ప్రాడా 2' స్పెషల్ స్క్రీనింగ్ వేడుకకు మౌనీ రాయ్ హాజరయ్యారు. అక్కడ ఆమె ఎంతో స్టైలిష్‌గా కనిపించినప్పటికీ, కొందరు నెటిజన్లు ఆమె ముఖ కవళికలను టార్గెట్ చేస్తూ విమర్శలు మొదలుపెట్టారు. మౌనీ రాయ్ తన అందాన్ని పెంచుకోవడానికి పదే పదే సర్జరీలు చేయించుకుంటోందని, ఆమె సహజత్వం కోల్పోయిందంటూ నెగటివ్ కామెంట్స్ చేశారు. ఈ ఫోటోలను కొన్ని సోషల్ మీడియా పేజీలు పనిగట్టుకుని వైరల్ చేస్తూ, మౌనీని కించపరిచేలా క్యాప్షన్లు ఇవ్వడం వివాదాస్పదమవుతోంది.

ఈక్రమంలో.. తాజాగా, మౌనీ రాయ్‌పై జరుగుతున్న ఈ దాడిని చూసి నటి పవిత్ర పునియా ఆగ్రహం వ్యక్తం చేశారు. మౌని రాయ్ ఫోటోను షేర్ చేస్తూ ట్రోలర్లకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. "మౌనీ రాయ్ లేదా ఏ ఇతర నటీనటులైనా సరే.. వారు ఏం చేసుకుంటున్నారో అది వారి వ్యక్తిగత విషయం. ఇది మీ వంటగది కాదు, అక్కడ వండుతున్నది మీ వంటకం అంతకంటే కాదు" అంటూ పవిత్ర మండిపడ్డారు. ముఖ్యంగా మౌనీ రాయ్ లక్ష సర్జరీలు చేయించుకుందంటూ ఎగతాళి చేసే వారికి, "ఆ సర్జరీల కోసం మీ దగ్గర డబ్బులు తీసుకోలేదు కదా" అని ఘాటుగా బదులిచ్చారు. మౌనీ రాయ్ అందాన్ని విమర్శిస్తూ పేజీల ఎంగేజ్‌మెంట్ పెంచుకోవాలని చూస్తున్న వారిపై పవిత్ర విరుచుకుపడ్డారు. మౌనీ వంటి నటీనటులు ఎంతో కష్టపడి ఈ స్థాయికి వస్తారని, వారిని కేవలం ఒక ఫోటో లేదా లుక్ ఆధారంగా జడ్జ్ చేయడం సరైనది కాదని ఆమె అభిప్రాయపడ్డారు. మౌనీ ఇప్పటికే 'నాగిని' సీరియల్ 'బ్రహ్మాస్త్ర' వంటి సినిమాలతో తన నటనను నిరూపించుకున్నారని, ఆమె వ్యక్తిగత నిర్ణయాలను గౌరవించాలని పవిత్ర కోరారు. మొత్తానికి మౌనీ రాయ్ చుట్టూ తిరుగుతున్న ఈ సర్జరీ వివాదం సెలబ్రిటీల వ్యక్తిగత స్వేచ్ఛపై మరోసారి పెద్ద చర్చను లేవనెత్తింది. మౌనీ రాయ్ ఈ విషయంలో మౌనంగా ఉన్నప్పటికీ, ఆమె తరపున పవిత్ర ఇచ్చిన కౌంటర్లు ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్ అయ్యాయి.

# త్వరలోనే సీక్వెల్ రాబోతుంది

అక్కినేని హీరో నాగచైతన్య త్వరలో 'వృషకర్మ'తో రాబోతున్నాడు. 'తండేల్'తో భారీ విజయం అందుకున్న తర్వాత చైతన్య నుంచి వస్తున్న ఈ చిత్రంపై ఫ్యాన్స్‌తో పాటు ప్రేక్షకుల్లో కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. దీంతో వరుస ఇంటర్వ్యూస్‌లో పాల్గొంటూ సందడి చేస్తున్నాడు. ఇందులో భాగంగానే తండ్రి నాగార్జునతో కలిసి సినిమా చేయడంపై ఓపెన్ అయ్యాడు. కళ్యాణ్ కృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'బంగార్రాజు'. ఇందులో తండ్రీకొడుకులు నాగార్జున, నాగచైతన్య కలిసి నటించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఇదే కాంబినేషన్ మరోసారి రిపీట్ కాబోతున్నట్లు వార్తలు గత కొద్ది రోజులుగా వస్తుండగా.. తాజాగా దీనిపై క్లారిటీ ఇచ్చాడు నాగచైతన్య. 'మిమ్మల్ని మళ్ళీ నాగార్జునతో తెరపై చూసే అవకాశం ఉందా?' అని ప్రశ్నించగా.. 'మేము ప్రస్తుతం బంగారురాజు సీక్వెల్‌ను ప్లాన్ చేస్తున్నాము. కాబట్టి మీరు మమ్మల్ని త్వరలోనే వెండితెరపై చూస్తారు' అని చెప్పుకొచ్చాడు. దీంతో ఈ కాంబినేషన్‌ను మరోసారి స్క్రీన్‌పై చూడబోతున్నామా అంటూ కామెంట్స్ చేస్తున్నారు అక్కినేని ఫ్యాన్స్.

